మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 07-11-2025 | సంపుటి : 14 | సంచిక :151 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 07-11-2025 | Volume :14 | Issue:151 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# గెలుపు మనదే'..

## జూబ్లీహిల్స్‌లో దూకుడు పెంచాలని మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు!





**హైదరాబాద్, నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి ధీమా వ్యక్తం చేశారు. బైపోల్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ, క్యాంప్‌ను పటిష్టం చేయడానికి ఆయన మంత్రులు, కీలక నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గెలుపు తమదేనని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పట్ల సానుకూల వాతావరణం ఉందని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా మిగిలిన మూడు రోజుల్లో ఎన్నికల ప్రచారాన్ని మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

ఎన్నికల బరిలో బీఆర్ఎస్ అనుసరిస్తున్న వ్యూహాలపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ప్రతిరోజూ సోషల్ మీడియాలో ఫేక్ సర్వేలను విడుదల చేస్తూ ప్రజలను, ఓటర్లను గందరగోళానికి గురిచేయడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టేలా ప్రత్యేక ప్రణాళికను అమలు చేయాలని, వాస్తవాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నాయకత్వానికి సీఎం సూచించారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు గెలుపు అంచనా వేయడంతో పాటు, పోలింగ్ రోజు నిర్వహణపైనా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉపఎన్నికలో విజయం సాధించాలంటే పోల్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం అని ఆయన నొక్కి చెప్పారు. పోలింగ్ బూత్‌ల స్థాయిలో సమన్వయం, ఓటర్లను పోలింగ్ కేంద్రాల వరకు తీసుకురావడం, ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడం వంటి అంశాలపై మంత్రులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి ఓటరును కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి, పార్టీ అభ్యర్థి యొక్క పట్టుదల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో అంతర్గత సర్వేల నివేదికలను సైతం సీఎం సమీక్షించినట్లు సమాచారం. గెలుపు అవకాశాలు బలంగా ఉన్న ప్రాంతాలు, మెరుగుపడాల్సిన చోట్ల దృష్టి సారించేందుకు మంత్రులకు డివిజన్ల వారీగా ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ పరంగా జూబ్లీహిల్స్ అభివృద్ధికి చేయబోయే కృషిని, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జూబ్లీహిల్స్‌ను కైవసం చేసుకోవాలనే స్పష్టమైన లక్ష్యంతో నాయకులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**హైదరాబాద్, నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :** రాష్ట్రంలో ప్రపంచస్థాయి (వరల్డ్ క్లాస్) ఫిలిం సిటీని ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. నిన్న జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన తెలుగు ఫిలిం క్లబ్‌లో సినీ రంగ ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ సినీ పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో గానీ, ఇప్పుడు తెలంగాణలో గానీ సినీ పరిశ్రమకు మేలు జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాల వల్లేనని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు చెన్నైలో ఉన్న తెలుగు సినీ పరిశ్రమను హైదరాబాద్‌కు తరలించడంలో, వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కీలక పాత్ర పోషించాయని ఆయన గుర్తుచేశారు. అన్నపూర్ణ, పద్మాలయ, రామానాయుడు వంటి ప్రముఖ స్టూడియోల నిర్మాణానికి ప్రభుత్వమే భూములు కేటాయించిందని వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే, సీనియర్ నటుడు ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు సినీ కార్మికుల కోసం చిత్రపురి కాలనీని ఏర్పాటు చేశామని తెలిపారు. సినీ పరిశ్రమకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి హామీ ఇచ్చారు.

# బోరబండలో బండి సంజయ్ సభకు దక్కని అనుమతి



**హైదరాబాద్, నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :** హైదరాబాద్‌లోని బోరబండలో ఈరోజు జరగాల్సిన కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సభకు పోలీసులు అనుమతిని రద్దు చేశారు. తొలుత సభకు అంగీకారం తెలిపి, చివరి నిమిషంలో అనుమతి నిరాకరించడంపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామంతో బోరబండలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.ఈ విషయంపై బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి ధర్మారావు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ఒకసారి అనుమతి మంజూరు చేశాక, మళ్లీ రద్దు చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. పోలీసుల తీరు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉందని మండిపడ్డారు.ఏదేమైనా, అనుకున్న ప్రకారం సాయంత్రం బోరబండలో సభ నిర్వహించి తీరుతామని ధర్మారావు స్పష్టం చేశారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## చీమలకు భయపడి మహిళ బలవన్మరణం



**హైదరాబాద్, నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :** సంగారెడ్డి జిల్లా: అమీన్ పూర్ పీఎస్ పరిధిలోని నవ్య హోమ్స్ కాలనీలో చీమలకు భయపడి చిందం మనీషా(25) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మనీషాకు చిన్నప్పటి నుండి చీమలు అంటే భయం మైర్మోకోఫోబియా వ్యాధి ఉన్నట్లు సీఐ నరేష్ తెలిపారు. మనీషాకు శ్రీకాంత్ (35)తో 2022లో వివాహం జరుగగా, , అన్నికా(3) కూతురు ఉంది. భర్త డ్యూటీకి వెళ్ళిన సమయంలో ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని మనీషా బలవన్మరణం చెందింది. ఐయాం సారీ అన్ని జాగ్రత్త.. అన్నవరం, తిరుపతి హుండీలో రూ.1116 వేయాలని అలాగే ఎల్లమ్మకు వడి బియ్యం పోయడం మర్చిపోకండి అని రాసిన లేఖ దొరికినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**-ఈ నెల 20, 21 తేదీల్లో పర్యటన**

**-20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం**

**-రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష**

**తిరుమల, నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. నవంబర్ 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య



చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# జూబ్లీహిల్స్ రణరంగ..

## మాగంటి సునీత దూకుడు!

**హైదరాబాద్, నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రోజురోజుకు మరింత ఊపందుకుంటోంది. ఈ హోరాహోరీ పోరులో ప్రధాన పార్టీలు అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించడానికి విస్తృతంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కూడా తన ప్రచార పర్వాన్ని ఉధృతం చేశారు. ఆమె తాజాగా రహమత్‌నగర్ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. సామాన్య ప్రజలతో కలిసిపోతూ, తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను వివరించారు.

ప్రచారంలో పాల్గొన్న మాగంటి సునీత.. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమని బలంగా ప్రకటించారు. ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఒక

2లో



# 115 డీఎస్పీలకు ట్రైనింగ్..

## ప్రారంభించిన డీజీపీ

**హైదరాబాద్, నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :** గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈరోజు (గురువారం) ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష

2లో

# నేటి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ



**హైదరాబాద్, నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు ఫిరాయింపులకు పాల్పడ్డారు. దీనిపై చర్యలు

2లో

# జూబ్లీహిల్స్ రణరంగ..

## మాగంటి సునీత దూకుడు!

ప్రత్యేక స్థానం ఉందని, తమ కుటుంబానికి ప్రజ ల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఆమె భర్త, దివంగత మాగంటి గోపీనాథ్ గతంలో మూడుసార్లు ఇక్కడి నుంచి గెలిచి, నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆమె గుర్తుచేశారు. ఆ అభివృద్ధి పరంపరను కొనసాగించడానికి ప్రజలు తనకు అండగా నిలబడాలని సునీత విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల సమయంలో రాజకీయ విమర్శలు, ఆరోపణలు సహజమని మాగంటి సునీత అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలపైనా ఆమె హుందాగా స్పందించారు. "రాజకీయాల్లో ఆరోపణలు, విమర్శలు సర్వసాధారణం. వాటిని మేము పెద్దగా పట్టించుకోము. ప్రతిపక్షాల వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలేస్తాము" అని ఆమె తేల్చి చెప్పారు. తాము కేవలం అభివృద్ధి అజెండాపైనే దృష్టి సారించి, ప్రజల మద్దతుతో ముందుకు వెళ్తామని పునరుద్ఘాటించారు.

జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీత (బీఆర్ఎస్) తరఫున ప్రచారం మరింత దూకుడుగా సాగుతోంది. గోపీనాథ్ చేసిన సేవలు, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఆమె ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఒకవైపు ఇతర పార్టీల అభ్యర్థులు విమర్శలతో దాడి చేస్తుంటే, సునీత మాత్రం వాటిని పట్టించుకోకుండా, ప్రజలను కలుస్తూ, అభివృద్ధి, సెంటిమెంట్ అస్త్రాలను ఉపయోగిస్తున్నారు. మరి కొద్ది రోజుల్లో రానున్న ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఓటరు తీర్పు ఎవరికి అనుకూలంగా ఉండనుందో చూడాలి.

# ఈరోజు నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

తీసుకోవాలని బీఆర్ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ అంశంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ గడ్డం ప్రసాద్ విచారించనున్నారు. ఈరోజు నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ జరుగనుంది. ఇవాళ ఇద్దరు ఎమ్మెల్యేలను స్పీకర్ గడ్డం ప్రసాద్ విచారించనున్నారు. 11 గంటలకు తెల్లం వెంకట్రావ్ %ఎం% వివేకానంద గౌడ్ కేసు విచారణ జరుగనుంది. తెల్లం వెంకట్రావుపై వివేకానంద గౌడ్ పిటిషన్ వేశారు. పిటిషనర్ వివేకానంద ను తెల్లం వెంకట్రావు అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు.ఇక మధ్యాహ్నం 12 గంటలకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ %ఎం% జగదీశ్ రెడ్డి కేసు విచారణ జరుగనుంది. సంజయ్ పై బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. జగదీశ్ రెడ్డిని ఎమ్మెల్యే సంజయ్ తరఫున అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. రేపు మరో ఇద్దరు ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. రేపు ఉదయం 11 గంటలకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి %ఎం% మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కేసు విచారణ జరుగనుంది. పోచారంపై జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు పిటిషన్ వేసిన జగదీశ్ రెడ్డిని పోచారం తరఫున అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు.రేపు మధ్యాహ్నం 12 గంటలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ %ఎం% కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారణ జరుగనుంది. పార్టీ మారారని గాంధీపై కల్వకుంట్ల సంజయ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు పిటిషన్ వేసిన కల్వకుంట్ల సంజయ్ ను గాంధీ తరఫున అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. 12, 13 తేదీలలో స్పీకర్ మరోసారి విచారణ చేపట్టనున్నారు. అటు ఎమ్మెల్యేల విచారణ సందర్భంగా ఈరోజు నుండి అసెంబ్లీలో ఆంక్షలు విధించారు. ఈ వ్యవహారంపై కడియం శ్రీహరి, దానం నాగేందర్ ఇప్పటికీ అఫిడవిట్లు దాఖలు చేయకపోవడం గమనార్హం.

# 115 డీఎస్పీలకు ట్రైనింగ్.. ప్రారంభించిన డీజీపీ

బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు. రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు. ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రూట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకంగా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్)**శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ దుగ్గొండిలో గురువారం సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుగ్గొండి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్. రణధీర్ హాజరై, విద్యార్థులకు సైబర్ భద్రతపై విలువైన సూచనలు చేశారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు ఇంటర్నెట్, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్త తీసుకోవాలని, అపరిచిత లింకులు క్లిక్ చేయకూడదని, సైబర్ నేరాల నుంచి మనకు మనమే రక్షించుకోవాలని ఆయన సూచించారు.సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే పోలీసులకు సమాచారం అందించడానికి 1930 నెంబర్ కు కాల్ చేయాలని విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులు సైబర్ క్రైమ్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవడంలో ఆసక్తి చూపించారని పాఠశాల చైర్మన్ రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రవి,డైరెక్టర్ బత్తిని కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ స్రవంతి బోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిపోయిన ఉప్పల్ భగాయత్.. కన్నుల పండుగగా ముగిసిన లక్ష దీపోత్సవం





**ఉప్పల్, నవంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లిశ్రీ మేకల మధుసూదన్ రెడ్డి , కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో భగాయత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా 5 వ రోజున మొదటగా దీపారాధనతో ప్రారంభమై లింగాభిషేకం, లక్ష బిల్వార్చన,నిర్వహించడం జరిగింది.

అనంతరం ప్రముఖ పండితులు శ్రీనివాస బంగారయ్య శర్మ ప్రవచనా సూక్తులు, సనాతన ధర్మ గురించి, నేటి పిల్లలకు పెద్దలు నేర్పించాల్సిన విద్యాబుద్ధులను,కార్తీక మాస దీపం గురించి, వివరించి ఈ దీపోత్సవ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.అదేవిధంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జ్వాలా తోరణం భక్తులను ఆకర్షించింది.

తదుపరి ఆ పరమేశ్వరునికి మహా మంగళ హారతులు భక్తులను మైమరిపించాయి. తదుపరి పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, పెద్దల భక్తి గీతాలతో పరమశివుని భక్తి లీలామాయలో భక్తులు మునిగి తేలియాడారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి , కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి , ఉప్పల్ పోలీస్ అధికారులు, ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భగాయత్ వాసులు, మహిళలు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమశివుని దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.

# ఉప్పల్ మండలంలోని బడ్జెట్ స్టేట్ బోర్డు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

### – మంత్రులు శ్రీధర్ బాబు, అట్లూరి లక్ష్మణ్ కుమార్ లకు వినతి పత్రం అందజేసిన ట్రస్మా ప్రతినిధులు



**ఉప్పల్, నవంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ మండల్లోని బడ్జెట్ స్టేట్ బోర్డ్ పాఠశాలలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఉంచాలని కోరుతూ ట్రస్మా ఉప్పల్ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, రాష్ట్ర తస్మా అధ్యక్షులు యాదగిరి, రాష్ట్ర సలహాదారు శేఖర్ రావు ల నాయకత్వంలో మంత్రులు శ్రీధర్ బాబు, అట్లూరి లక్ష్మణ్ కుమార్ లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు సేవలందించే సంస్థలకు అవసరమైన మద్దతును అందించే బి ఏ ఎస్ పాఠశాలలకు బడ్జెట్‌ను విడుదల చేసినందుకు ప్రతినిధి బృందం మంత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

బడ్జెట్ పాఠశాలలకు సంబంధించిన పలు కీలక అంశాలను చర్చించి పరిశీలనకు సమర్పించినట్లు వారు వెల్లడించారు. ఆస్తి చట్టం వర్గీకరణ సమాచార హక్కు చట్టం వర్తింపు,విద్యార్థుల భద్రత కోసం పాఠశాల ఆవరణల దగ్గర స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, ప్లే స్కూల్స్ నిబంధనలు మరియు పర్యవేక్షణ తదితర అంశాలను ప్రస్తావిస్తూమంత్రులకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సానుకూలంగా పరిశీలిస్తామని, బడ్జెట్ పాఠశాలల సంక్షేమం, స్థిరత్వానికి సాధ్యమైన అన్ని సహాయాలను అందిస్తామని మంత్రులు హామీ ఇచ్చారు.

# మల్లాపూర్ సదర్ సమ్మేళనంలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్ , నవంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా మల్లాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని యాదవ సోధరసోదరీమణులకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ పెద్దలు,మల్లాపూర్ యాదవ సంఘం సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి విక్రయాలను పరిశీలించిన కలెక్టర్ డా. సత్య శారదా



**నమస్తే హైదరాబాద్):** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి క్రయ విక్రయాలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా గురువారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న పత్తి లావాదేవీలను, క్రయ విక్రయాలను ప్రత్యక్షంగా చూసిన అనంతరం మార్కెట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా పత్తి ధర, మార్కెట్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో పత్తి తడిసిందని ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా, రైతుల నుండి ట్రేడర్లు కొనుగోలు చేసిన తదుపరి పత్తి తడిసిందని, రైతులకు ఎలాంటి నష్టం జరగలేదని అన్నారు. రైతులకు నష్టం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, పత్తి గింజలు, బళ్ళు వర్షానికి తడవకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, తగినంత తార్పాలిన్లు (తాత్కాలిక కవర్లు) ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్ యార్డ్ అధికారులు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె స్పష్టం చేశారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అధికారులకు సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగించాలని, రైతులకు న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వర్షాల కారణంగా తడిసిన పత్తి నాణ్యతను దృష్టిలో ఉంచుకొని రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

# ఔట్సోర్సింగ్ మీటర్ రీడర్స్, బిల్ కలెక్టర్లను ఐ. ఎం. ఎఫ్. ఐ.ఎస్ పోర్టల్ లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేపీసీ అధికారులకు విజ్ఞప్తి



**హైదరాబాద్, నవంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేపీసీ ఆధ్వర్యంలో జలమండలి ఎండీ. అశోక్ రెడ్డి , ఈ. డి. మయంక్ మిట్టల్ , ఎండి. అబ్దుల్ ఖాదర్ డైరెక్టర్ , రెవిన్యూ సీజీఎం కిరణ్ కుమార్ లను కలిసి జలమండలి లో పని చేస్తున్న 673 మంది ఔట్సోర్సింగ్ మీటర్ రీడర్స్/బిల్లు కలెక్టర్ లను ఐ. ఎం. ఎఫ్. ఐ.ఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని వినతి పత్రాలను అందజేశారు. సెక్రటేరియట్ లో కూడా మీటర్ రీడర్స్ సంబంధించిన డేటా ఇవ్వలేదని ఐ ఎం ఎఫ్ ఐ ఎస్ పోర్టల్ కి సంబంధించిన అధికారులు చెప్పడం జరిగిందన్నారు. అలాగే జి.ఓ 60 ప్రకారం మిటర్ రీడర్స్ కేటగిరి 2 కిందకువస్తాని అధికారులకు వివరించారు. దానికి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందాల బాలకృష్ణ రెడ్డి తెలంగాణ ఔట్సోర్సింగ్ జేపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,కడగంచి రమేష్, శ్రీకాంత్,నవీన్ రెడ్డి,రాజు,వెంకట్,ప్రశాంత్,సురేష్,వినోద్,ధనుంజయ్,అప్పల రాములు,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు కోసం కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి ప్రచారం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా రహమత్ నగర్ డివిజన్ లో డోర్ టూ డోర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.డోర్ టూ డోర్ ప్రచారంలో ఆప్యాయంగా పలకరిస్తూ ,ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు.
ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్కొకరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని మహిళలకు ,వృద్ధులకు వివరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సీనియా కాంగ్రెస్ నాయకులు భవాని శంకర్ , జి హెచ్ ఎం సి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ చిల్కా మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పటిష్ట కార్యచరణతో వరద ముంపు నివారణ చర్యలు: జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

### -బల్దియా కమిషనర్ తో కలిసి ముంపు ప్రాంతాల్లో సందర్శన



**నమస్తే హైదరాబాద్)** పటిష్ట కార్యచరణతో వరద ముంపు నివారణ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తెలిపారు. గురువారం వరంగల్ నగరంలోని ప్రాంతంలోని వరద ముంపుకు ప్రభావితమైన చిన్న వడ్డేపల్లి చెరువు పరిసర ప్రాంతాలు, లక్ష్మి గణపతి కాలనీ, ఎల్బీనగర్ లోని అంబేద్కర్ నగర్ ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. భవిష్యత్తులో ఇలాంటి ముంపు సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ఇరిగేషన్, రెవిన్యూ, మునిసిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక డ్రెయినేజీ వ్యవస్థలను సమీక్షించి, నీటి ప్రవాహ మార్గాలను సరిచేసే చర్యలు తక్షణం చేపట్టాలని సూచించారు. కలెక్టర్ ప్రజల సమస్యలను నేరుగా విని, త్వరితగతిన ఉపశమన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ సురేష్ జోషి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డా.రాజేష్, ఇరిగేషన్ ఈఈ కిరణ్, బల్దియా ఈఈ సంతోష్ బాబు, డీఈ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో ఆర్ ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభం







**నమస్తే హైదరాబాద్)** రిటైల్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ సృష్టించిన ఆర్. ఎస్. బ్రదర్స్ చారిత్రాత్మక వరంగల్ నగరంలో తమ సరికొత్త షోరూంను గురువారం అంగరంగ వైభవంగా శుభారంభం చేసింది. వ్యాపారరంగంలో ప్రముఖులైన ఎస్. రాజమౌళి, పి. వెంకటేశ్వర్లు, దివంగత పి. సత్యనారాయణ,టి.ప్రసాదరావులు దూర దృష్టితో ప్రణాళికబద్ధంగా నెలకొల్పిన ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థ సంప్రదాయాలను, ఆధునిక ఫ్యాషన్ లను మేళవింపు చేస్తూ భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారులను ఆకట్టుకుంటుంది. అందులో భాగంగానే వైవిధ్య భరితమైన అభిరుచులు కలిగిన వరంగల్ వాసులను ఆకట్టుకునేలా వరంగల్ నగరంలో ఆర్. ఎస్. బ్రదర్స్ షాపింగ్ మాల్ ను





ఏర్పాటు చేశారు. ఈ షాపింగ్ మాల్ ను గురువారం ఉదయం సినీ నటి శ్రీలీల రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు. వరంగల్ స్టేషన్ రోడ్డులోని సునీల్ థియేటర్ బిల్డింగ్ కాంప్లెక్స్ లో ఈ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాల్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఇక శ్రీలీలను చూసేందుకు నగరంలోని యువత, మహిళలు షాపింగ్ మళ్ళీ దగ్గరికి వచ్చి ఎగబడ్డారు. షాపింగ్ మాల్ కి వచ్చిన ప్రతిఒక్కరిని చిరునవ్వుతో అభివాదం చేస్తూ ఆకట్టుకున్నారు. పలువురు అభిమానులు శ్రీలీల తో సెల్ఫీలకు ఫోజులిచ్చారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బూత్ స్థాయిలో పనిచేస్తున్న ఆకారపు అరుణ్ పటేల్



**జూబ్లీహిల్స్, నవంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా యూసుఫ్ గూడ డివిజన్ లో 238,239,240,241, 242,243,244,245,246,247,248 బూత్ సమావేశాలను స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి నిర్వహిస్తున్నారు. చిన్న శ్రీశైలం యాదవ్ , సీనియర్ సినీ నటుడు సుమన్ ,ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు. ప్రతి బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమన్వయంతో కృషి చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందు, రాజేష్, పాషా, సుమిత్, తరుణ్, నాగేష్, బాహుబలి లక్ష్మి, బూత్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.




# ఇక ఆందోళన బాట పట్టుడే

- జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే.. ఆందోళన బాట తప్పదు
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం




**నమస్తే హైదరాబాద్)** గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం శంకర్ పల్లి మండలంలోని పొద్దుటూరు ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఈ సమావేశంలో టీయూడబ్ల్యూ జే నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆథిత్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# బిహార్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ షురూ



**నమస్తే హైదరాబాద్ :** బిహార్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. 18 జిల్లాల 121 నియోజకవర్గాల్లో జరుగుతున్న ఎన్నికల్లో 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 3.75 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మొత్తం 45,341 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జేడీయూ 57, భాజపా 48, ఎల్‌జేపీ 14, ఆర్‌జేడీ 73, కాంగ్రెస్ 24 స్థానాల్లో పోటీ చేస్తుండగా, ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ నుంచి 119 మంది పోటీ చేస్తున్నారు.

# ఒడిశా ఆర్టీసీ బస్సు దగ్ధం

### విజయనగరం నుంచి పొమ్మరకోటవెళ్తుండగా ఘటన

- డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులకు తప్పిన ప్రమాదం
- పరిశీలించిన అధికారులు





**నమస్తే హైదరాబాద్ :** సాలూరురూరల్/పాచిపెంట/సాలూరు, నవంబరు 6 కర్నూలులో ఇటీవల ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనను మరిచిపోకముందే సాలూరు సమీపంలో ఏవోబీ ఘాట్ రోడ్డులో ఒడిశా ఆర్టీసీకి చెందిన ప్రత్యేక బస్సు అగ్నికి ఆహుతైంది. అయితే, డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. కార్తీక పౌర్ణమి నేపథ్యంలో ఒడిశా ఆర్టీసీ గత రెండు రోజులుగా విజయనగరం నుంచి పొమ్మరకోటకు ప్రత్యేక బస్సును నడుపుతుంది. ఈ బస్సు విజయనగరంలో గురువారం ఉదయం 5 గంటలకు బయలుదేరింది. ఈ బస్సు సాలూరు చేరుకునే సరికి అందులో తొమ్మిది మంది ప్రయాణికులు ఉన్నారు. అక్కడ మరో ప్రయాణికుడు ఎక్కాడు. డ్రైవర్ సుబీర్ హరిజన్, కండక్టర్ భూపేంద్ర సాహుతో సహా మొత్తం 12 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. బస్సు కోనవలస దాటిన తరువాత తూర్పు కనుమలు ఘాట్‌రోడ్డులో ప్రయాణిస్తుండగా ఇంజన్ వద్ద పొగలు రావడాన్ని డ్రైవర్ గుర్తించాడు. కొద్ది దూరం ప్రయాణించి రొడ్డవలస వద్ద ఉదయం 7.20 గంటలకు బస్సును పక్కకు నిలిపి తనిఖీ చేశాడు. డాష్‌బోర్డు వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో బస్సు నుంచి పొగలు రావడాన్ని గమనించాడు. దీంతో ఆయన మంటలు ఆర్పడానికి ఫైర్ ప్రొటెక్షన్‌తో ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. డ్రైవర్‌తో పాటు కండక్టర్ కూడా ప్రయాణికులను అప్రమత్తం చేసి వారిని వెనువెంటనే కిందకు దిగేలా చేశారు. ఇంతలో మంటలు బస్సు అంతా వ్యాపించాయి. సమాచారం అందుకున్న పాచిపెంట ఎస్ఐ వెంకటసురేష్ సిబ్బందితో సహా అక్కడకు హుటాహుటిన వెళ్లారు. ఉన్నతా?ధికారులు, సాలూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఆ మార్గంలో ట్రాఫిక్‌ను నిలిపివేశారు. ఘటనా స్థలానికి సాలూరు పట్టణ సీఐ అప్పలనాయుడు, రూరల్ సీఐ పి.రామకృష్ణ చేరుకున్నారు. సాలూరు నుంచి అగ్నిమాపక దళం వచ్చి మంటలను అదుపులోకి తెచ్చింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఏం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అప్రమత్తంగా వ్యవహరించి ప్రయాణికులను కాపాడిన డ్రైవర్ సుబీర్ హరిజన్‌ను పలువురు అభినందించారు.

డీజిల్ ట్యాంకర్ రాకతో ఆందోళన..

ఘాట్‌రోడ్డులో ఒడిశా ఆర్టీసీ బస్సు దగ్ధమవుతున్న సమయంలో విశాఖ నుంచి జయపురానికి వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ఘటనా స్థలానికి సమీపంలోకి రావడంతో అక్కడున్న వారిలో ఆందోళన మొదలైంది. వెంటనే అప్రమత్తమై ఆయిల్ ట్యాంకర్‌ను దూరంగా వెనుకకు మళ్లించారు. పోలీసు లు ట్రాఫిక్‌ను కొద్దిసేపు నిలిపివేశారు. బస్సు కాలిపోతుండడంతో అప్పటికే ఒడిశా, ఏపీల నుంచి రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు ఆందోళన చెందారు.

పరిశీలించిన ఇరు రాష్ట్రాల అధికారులు..

ఘటనా స్థలాన్నిఎస్పీ ఎస్‌వీ మాధవరెడ్డి, ఏఎస్పీ అంకిత సురాన మహావీర్, జిల్లా రవాణాశాఖాధికారి దుర్గా ప్రసాద్‌రెడ్డి, సాలూరు ఎంవీ జేవీఎస్‌ఎస్‌ఎస్ పరిశీలించారు. ప్రమాదానికి మెకానికల్, ఇతర కారణాలున్నయా? అని ఆరా తీశారు. ఒడిశా ఆర్టీసీ విజయనగరం డీఎం రవీంద్రకుమార్ బెహరా, జయపురం డీఎం ఈశ్వర్ మహాపాత్రో కూడా ఘటనా పరిశీలించారు. బస్సు ఫిట్‌గానే ఉందన్నారు. అయినా ప్రమాదం సంభవించడంపై విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. దగ్ధమైన ఒడిశా ఆర్టీసీ బస్సుకు అన్ని పత్రాలు ఉన్నట్టు సాలూరు రూరల్ సీఐ పి.రామకృష్ణ తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర దండోరా ఐక్యవేదిక దళితుల ఆత్మీయ సమావేశం







**నమస్తే హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు, ఈనెల 11వ తేదీన సీరియల్ నంబర్ 2 పై ఓటు వేయాలని పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర దండోరా ఐక్య వేదిక ఆధ్వర్యంలో దళితుల ఆత్మీయ సమావేశం బీజేఆర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, ఏఐసీసీ సెక్రటరీ %ఞ% మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ. సంపత్, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ:-

దళితుల అభ్యున్నతి, సమాన న్యాయం, సామాజిక గౌరవం ఎ ఇవే మా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయాలు" అని పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం, దళితుల గౌరవం కోసం నవీన్ యాదవ్‌కు ఓటేయాలని పిలుపునిచ్చారు. దళిత వర్గీకరణ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిష్కపటమైన చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని తెలిపారు.

దళిత వర్గీకరణపై కేబినెట్‌లో చర్చించి తీర్మానం ఆమోదించాం. అమలు దిశగా క్రమపద్ధతిగా ముందుకు సాగుతున్నాం. ఇది ఓటు రాజకీయాల కోసం కాదు, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న దళిత వర్గాల న్యాయహక్కు సాధించడానికే అని అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ:-

జూబ్లీహిల్స్ వెంగల్‌రావు నగర్ డివిజన్ జవహర్ కాలనీ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా గత 15 రోజులుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను ప్రత్యక్షంగా చూశాను.

పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికే కృషి చేస్తున్నారు.

కానీ ప్రతిపక్షాలు మాత్రం కేవలం సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. మొన్న కురిసిన అకాల వర్షాల సమయంలో కేటీఆర్, కేసీఆర్ వంటి నేతలు ప్రజలను పరామర్శించకపోవడం, బాధితులకు భరోసా ఇవ్వకపోవడం ప్రజలే గమనించారు.

మొన్న అకాల వర్షాలకు ఇబ్బంది పడ్డ ప్రజలను కేటీఆర్, కేసీఆర్ వంటి నేతలు ఒక్కసారి కూడా పరామర్శించలేదు. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దుష్ప్రచారానికి మాత్రమే దిగుతున్నారు. మీరు ఎంత ప్రయత్నించినా మా అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారు, అని ధీమా వ్యక్తం చేశారు.

ఇప్పుడు మాత్రం 10 ఏళ్ల పాలనలో దోచుకున్న సొమ్ముతో ప్రజల మద్దతు పొందేందుకు దుష్ప్రచార యత్నాలు చేస్తున్నారు. కానీ మీరు ఎన్ని ఎత్తుగడలు వేసినా మా అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారు.

ప్రజలందరూ కన్నతల్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలి. ఈ ఉప ఎన్నిక విజయం ప్రజాస్వామ్యానికి, దళిత%-%బహుజన సమాజ ఆత్మగౌరవానికి నిదర్శనం అవుతుంది, అని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం దళిత, గిరిజన, మైనారిటీ సంక్షేమానికి కట్టుబడి ఉంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి దిశగా పునాదులు వేస్తోంది. దళితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. భవిష్యత్తులో మరింత న్యాయం జరుగుతుంది, అని అన్నారు.

స్థానిక మహిళామణి వ్యాఖ్యలు:

గత పది సంవత్సరాలుగా మా బస్తీలో ఒక్క పని కూడా జరగలేదు. మా సమస్యలను ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇస్తున్నారు. మేము ఇక మోసపోము. ఈసారి కన్నతల్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తాము, అని బస్తీ వాసుల తరపున తెలిపారు.

అనంతరం స్థానిక బస్తి వాసులు తమ అభిమాన నాయకునితో ఫోటోలు సెల్ఫీలు దిగి శాలువాలతో సత్కరించి తన అభిమాని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ, దళిత సంఘాల నాయకులు, సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, టూత్ పేస్ట్, బ్రష్,లను అందజేసిన పాఠశాల జూనియర్ అసిస్టెంట్ కుమారుడు యశ్వంత్ కుమార్






**నమస్తే హైదరాబాద్ :** ఈరోజున వర్ధన్నపేట మండలం జిల్లా పరిషత్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న నంగునూరు వెంకటేశ్వర్లు కుమారుడు నంగునూరి యశ్వంత్ కుమార్ డెంటల్ డాక్టర్ లండన్ (యూకే) నుంచి ఇండియాకు వచ్చిన సందర్భంగా వారి నాన్న తో పాఠశాలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు అరటి పండ్లు, ఆపిల్స్ తో పాటుగా, టూత్ బ్రష్, టూత్ పేస్ట్ లను అందించారు వారువిద్యార్థులతో సంభాషిస్తూ ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, ఉపాధ్యాయులు ఉంటారని,తను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని తెలియజేశారు మీరు కూడా ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటికై కృషి చేయాలని సూచిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని మనం తినే తిండి, జంక్ ఫుడ్, శీతల పానీయాల వలన అనేక ఆరోగ్య ,పళ్ళ సమస్యలు తలెత్తుతున్నాయని వాటిపై అవగాహన కలిగి ఉండి దూరంగా ఉండాలని, రోడ్లపై చిరు తిండి మాని ఇంట్లో తయారుచేసిన ఆహార పదార్థాలను భుజించాలని తెలియజేశారు తదనంతరం ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని శాలువాతో సత్కరించి అభినందించారు

# సైబర్ నేరాలు మరియు మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వర్ధన్నపేట పోలీసులు




**నమస్తే హైదరాబాద్ :**వర్ధన్నపేట పట్టణం లోని ఫుస్కోస్ స్కూల్ మరియు ఇల్లంద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వర్ధన్నపేట ఎస్.ఐ సాయిబాబా ఆధ్వర్యంలో సైబర్ నేరాలు మరియు మాదక ద్రవ్యాలపై పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉంటేనే దేశ భవిష్యత్తు మారుతుందని డ్రగ్స్,మద్యం లాంటి ఇతర వ్యసనాలను అలవాటు చేసుకొని భవిష్యత్తు ను నాశనం చేసుకోవొద్దని అన్నారు.స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఇంట్లో సైబర్ నేరల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఇంట్లో ఫోన్ వినియోగిస్తున్న కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా పై అవగాహన అవసరం అని అన్నారు.ఉన్నత చదువుపై దృష్టి పెట్టి జీవితాన్ని మార్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ఏసీపీ నర్సయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది ఫసియుద్దీన్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

# జవహర్ నగర్ నందు బీ.ఆర్.ఎస్. పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్, ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాధన్, ఎమ్మెల్యే నాగరాజు, ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి









**నమస్తే హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ బస్తీ కి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీల నుంచి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ల నేతృత్వంలో యువ నాయకుడు అజ్జు భాయ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీ.ఆర్.ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి మోహమ్మద్ అజారుద్దీన్ , ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాధన్.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించి, జూబ్లీహిల్స్ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
చేరికల అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్నికల వ్యూహంపై సమీక్ష సమావేశం నిర్వహించి, బూత్ స్థాయిలో పార్టీ బలపరచడంపై చర్చించారు...
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు....

# వర్ధన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*రైతులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి*
*మద్దతు ధర పొందడంతో పాటు సన్నాలకు క్వింటాల్ కు 500/- బోనస్ కూడా పొందాలి.*
*రైతు పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.*
*ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా త్వరితగతిన కాంటాలు అయ్యేలా చూస్తాం*





**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట మండలంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రామవరం,దివిటీపల్లి,బండౌతపురం ,కట్ర్యాల,ల్యాబర్తి, వెంకట్రావుపల్లి, కుమ్మరిగూడెం,నల్లబెల్లి గ్రామాలల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు...
వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో డీసీ తండాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు ఇల్లంద వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న,ఏ.పి.ఎం రమణాచారి,పి.ఏ.సి.ఎస్ సీఈఓ వెంకన్న,కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయి,మార్కెట్ డైరెక్టర్ కర్ర మాలతి రెడ్డి,భూక్య లక్ష్మణ్,భాస్కర్,దశరథం,గుంటి కుమారస్వామి, మల్లెపాక సమ్మయ్య, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదుముల్ల భాస్కర్,రామవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్ర ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రావు పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి వలి పాషా,బండ సరిత,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాను నాయక్,దివిటిపెల్లి కందిక ఎల్లస్వామి,రామోజీ కుమ్మరి గూడెం తండా భూక్యా మల్లు,



భూక్యా పెద్ద శంకర్,ఉప్పునూతుల రాములు, భూక్యా చిన్న శంకర్,లోతదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించక పోతే కఠిన చర్యలు..



**నమస్తే హైదరాబాద్ :** వాహనాల రాకపోకలను తీరుతెన్నులను డీఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం కోవూరు రోడ్ కూడలి లో గురువారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల చోదకులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అన్నారు. ఆయా ధృవీకరణ పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని చెప్పారు. మద్యము సేవించి నడప వద్ద అని, , కార్లు, తదితర వాహనాలు సీటు బెల్టులను ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే జరిమానాలను విదించడంతో పాటు కేసులను నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఆయన వెంట పట్టణ ఎస్ఐ శివ నాగరాజు ఉన్నారు.

# వాడీవేడిగా.. మీరు ఆగండి అంటూ చైర్మన్‌కు చెబుతున్న మంత్రి శ్రీనివాస్

సవాళ్లు... ప్రశ్నలతో సాగిన జడ్పీ సమావేశం
వైద్య కళాశాల నిర్మాణంపై బహిరంగ చర్చకు సిద్ధమా
మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సవాల్
గిరిజన విద్యార్థులతో శవ రాజకీయాలొద్దు
మంత్రి సంధ్యారాణి కౌంటర్
అందరికీ మైకులిచ్చిన జడ్పీ చైర్మన్
అరుపులు కేకలతో సమావేశం గందరగోళం



**నమస్తే హైదరాబాద్ :** విజయనగరం వైద్య కళాశాల నిర్మాణం పూర్తి కావాలంటే ఇంకా రూ.500 కోట్లు కావాల్సి ఉందని, పీపీపీ విధానంలో పనులు పూర్తయితే మరిన్ని సీట్లు కూడా పెరుగుతాయని, దీనిపై అవగాహన లేకుండా వైసీపీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని, దీనిపై నాతో ఎవరైనా బహిరంగ చర్చకు వస్తారా అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సవాల్ విసిరారు.
జ్వరాల బారిన పడి కొంతమంది గిరిజన విద్యార్థులు మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబాలకు ఈ ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని, వేచి చూడకుండా వారి మరణాలను ఆసరాగా తీసుకుని వైసీపీ నాయకులు శవరాజకీయాలు చెయ్యటం తగదని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఘాటుగా స్పందించారు.
విజయనగరం/టౌన్ నవంబరు 6
మంత్రుల సవాళ్లు, సభ్యుల ప్రశ్నలు, అరుపులు, కేకలతో ఉమ్మడి జిల్లా జడ్పీ సమావేశం గురువారం వాడీవేడిగా సాగింది. ప్రారంభం నుంచి చివరి వరకూ ఒకే పంథాలో నడిచింది. చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన మొదలైన సమావేశంలో ముంథా తుఫాన్‌లో నష్టపోయిన రైతులకు పరిహారం అంశాన్ని పలువురు సభ్యులు లేవనెత్తారు. అధికారులు సమాధానం చెప్పేలోపే గజపతినగరం జడ్పీటీసీ, బాడంగి ఎంపీపీ లేచి రైతులను ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని, యూరియా కూడా సరిగా ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. దీనిపై మంత్రి కొండపల్లి స్పందిస్తూ వరిపంటకు మాత్రమే కాకుండా ఇతర పంటలకు కూడా యూరియా వినియోగించారని, అయినప్పటికీ రైతులకు సరిపడా యూరియాను ఈప్రభుత్వం అందజేసిందని చెప్పారు.
బహిరంగ చర్చకు సిద్ధమా?
మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో నిర్మించడం వల్ల పేద వైద్య విద్యార్థులకు సీట్లు దొరకవని, వైద్యం పూర్తిగా కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోతుందని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు విమర్శించారు. దీనికి మంత్రి శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. వైద్య కళాశాల నిర్మాణం, పీపీపీ విధానం గురించి అవగాహన లేక ఇలా మాట్లాడుతున్నారని, దీనిపై తనతో ఎవరైనా బహిరంగ చర్చకు వస్తారా అని సవాల్ విసిరారు. రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తవ్వాలంటే ఇంకా రూ.6000కోట్లు అవసరం ఉందనే విషయం మీకు తెలుసా అని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళశాలలో అన్ని వసతులు కల్పించాలంటే ఇంకా రూ.500 కోట్లు అవసరమని అన్నారు. దీనికి చైర్మన్ చిన్నశ్రీనుతో సహా అందరూ మౌనంగా ఉ ండిపోయారు. పీపీపీ విధానం వల్ల మెడికల్ కళాశాలల్లో పేదలకు సీట్లు పెరుగుతాయని మంత్రి వివరించారు. ఇదే విషయమై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో మెడికల్ కళాశాలకు స్థలసేకరణే చేయకుండా అక్కడి వైసీపీ నేతలు స్టేట్మెంట్లు ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. పేద విద్యార్థులు మెడిసిన్ చదవడం వైసీపీ నేతలకు ఇష్టం లేనట్లు ఉందని, అందుకే పీపీ విధానంపై రాద్ధాంతం చేస్తున్నారని చమత్కరించారు. కొత్తపింఛన్లు ఎప్పుడిస్తారని వైసీపీ సభ్యులు ప్రశ్నించగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బదులిస్తూ దరఖాస్తులు తీసుకుంటామని, త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని బదులిచ్చారు.
చైర్మన్‌కు ఎమ్మెల్యే కౌంటర్
పీపీపీ విధానం మార్చాలన్నది తమ పార్టీ సిద్ధాంతమని, అందుకే వివరంగా తెలియజేయాలని కోరుతున్నామని జడ్పీ చైర్మన్ కూటమి ప్రజాప్రతినిధులకు చెప్పగా విజయనగరం ఎమ్మెల్యే అదితి కలుగజేసుకుని 'అసలు మీకు కానీ, మీ పార్టీనేతలకు కాని పీపీపీ విదానం ద్వారా మెడికల్ విద్యార్థులకు ఎంతమంచి జరుగుతుందో తెలుసా' అని ప్రశ్నించారు. ఈ విధానం ద్వారా మెరుగైన వైద్యం లభిస్తుందన్నారు.
మంత్రి సంధ్యారాణి ఆగ్రహం
మంత్రి సంధ్యారాణి మాట్లాడుతుండగా మన్యం జిల్లాకు చెందిన కొంతమంది సభ్యులు ప్లకార్డులను ప్రదర్శించారు. అనారోగ్య సమస్యలతో చనిపోయిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదంతా సభలో గందరగోళం చేయడానికేనని భావించిన మంత్రి తీవ్రంగా స్పందించారు. .'ఇకనైన శవరాజకీయాలు మానుకోవాలని వైసీపీ నేతలకు హితబోధ చేశారు. పిల్లలు చనిపోతే ఎవరికైనా కడుపుకోత ఉంటుందని, మీకైనా..మాకైనా ప్రభుత్వం ఎంచేస్తుందో వేచి చూడకుండా వారి మరణాలను ఆసరాగా తీసుకుని ఇలా శవరాజకీయాలు చెయ్యడం తగదన్నారు. గిరిజన కుటుంబాల్లో పుట్టిన పిల్లలు తమ పిల్లలతో సమానమని, వారికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తక్షణమే తమ ప్రభుత్వం స్పందిస్తోందని చెప్పారు. జ్వరాల బారిన పడి విద్యార్థులు మృతి చెందడం బాధాకరమని, భవిష్యత్తులో గిరిజన విద్యార్థుల మరణాలు జరగకుండా దృష్టి సారిస్తామన్నారు.
మీరు ఆగండి
గతంలో కంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన అద్భుతంగా ఉందని మంత్రి కొండపల్లి మాట్లాడుతుండగా మధ్యలో కలుగచేసుకోబోయిన జడ్పీచైర్మన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. మీరు అగండి అంటూ హార్స్‌గా చెప్పారు. ముందు సభను ఆర్డర్‌లో పెట్టండని గట్టిగా కోరారు. దీంతో చిన్నశ్రీను సైలంట్ అయ్యారు. సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే అవకాశం లేకుండా జడ్పీ చైర్మన్ కనుసన్నల్లో వైసీపీ సభ్యులందరికీ మైక్‌లు ఇచ్చి మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. మరో 32 మైక్‌లు ఇస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. సభ్యులంతా జిల్లా అభివృద్ధి గురించి చర్చిద్దామని, రాజకీయాలు మాట్లాడే వేదిక ఇదికాదని హితవు పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే లలితకుమారి, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, డీసీఎంస్ చైర్మన్ గొంపకృష్ణ తదితరులు మాట్లాడారు. ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు రాంసుందర్‌రెడ్డి, డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి, విజయనగరం జెసి సేతుమాధవన్, జిల్లా పరిషత్ సీఈవో సత్యన్నారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మాకేంటి భయం!

**పక్కదారి పడుతున్న పేదల బియ్యం**
**కేజీ రూ.12 నుంచి రూ.15 వరకు కొనుగోలు**
**గుట్టుచప్పుడు కాకుండా రాత్రిళ్లు తరలింపు**
**పట్టించుకోని సివిల్ సప్లైస్, విజిలెన్స్ అధికారులు**




**నమస్తే హైదరాబాద్ :** రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. ఉచితంగా ప్రభుత్వం అందించే బియ్యంకు అధిక ధర ఆశ చూపి కార్డుదారుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం అందించే బియ్యం నాసిరకమంటూ ప్రచారంతో చీకటి వ్యాపారాన్ని పెంచుకుంటు న్నారు. పగలంతా సేకరించిన బియాన్ని రాత్రి సమయంలో దర్జాగా వాహనాలపై తరలిస్తు న్నారు. 'ఎవరి పర్సంటేజ్ వారికి అందించాం.. మాకేంటి భయం' అంటూ నిర్భీతితో బియ్యాన్ని సేకరించి తరలిస్తున్నారు. కళ్ల ముందే అంతా జరుగుతున్నా వారిపై చర్యలు శూన్యం.

జిల్లాలో మొత్తం 1,123 చౌక దుకాణాలు ఉన్నాయి. ప్రతి నెల 9,200 నుంచి 9,500 మెట్రిక్ టన్నుల బియ్యం జిల్లాలకు సరఫరా అవుతోంది.వీటిలో 8,500 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం చౌక దుకాణాల ద్వారా కార్డులకు అందుతుంది. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో మిడ్డే మీల్స్‌కు సంబంధించి 500 మెట్రిక్ టన్నుల బియ్యం, అంగన్‌వాడీలకు 200 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా జరుగుతుంది. గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్ వాహనాల ద్వారా కార్డుదాలకు ఇళ్ల వద్దకే వెళ్లి చౌక డిపోలకు సంబంధించిన నిత్యావసర సరుకులను అందించేవారు. ఈ క్రమంలో కార్డుదారుల నుంచి ఎండీయూ వాహన నిర్వాహకులు బియ్యాన్ని కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని కూటమి ప్రభుత్వం భావించింది. అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎండీయూ వ్యవస్థనే తొలగించి ఎప్పటి మాదిరిగానే చౌక డిపోల వద్దకు వెళ్లి బియ్యం తెచ్చుకునేలా నిర్ణయం తీసుకుంది. ఈక్రమంలో కొందరు కార్డుదారులు బియ్యంను రేషన్ డీలర్లకే అమ్మేస్తున్నారు. దీనికితోడు 60 ఏళ్లు దాటిన వృద్ధులు, మంచానపడ్డ వారికి ఇళ్లకు వెళ్లి రేషన్ ఇవ్వా లనే కొత్త నిబంధన కొంతమంది డీలర్లకు బాగా కలిసొచ్చినట్టు చెబుతున్నారు. నేరుగా ఈ%-%పోస్ మిషన్‌ను వీళ్ల ఇంటికి తీసుకువెళ్లి వారి వేలి ముద్రలు తీసుకుని ఎంతో కొంత సొమ్ము ముట్టచెప్పి వచ్చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఇప్పుడు బియ్యం అక్రమ రవాణాలు రెట్టింపైనట్టు సమాచారం.ఉమ్మడి పశ్చిమ నుంచి తూర్పునకు.. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణ ప్రాంతాల నుంచి రేషన్ బియ్యాన్ని వాహనాలపై తూర్పుగోదావరి జిల్లాలోని మిల్లర్లకు, పోర్టుకు తరలిస్తున్న ట్టు ప్రచారం. విజిలెన్స్ అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేసినా ఈ దందాకు బ్రేక్ పడడం లేదు. గతంలో రేషన్ బియ్యంను తక్కువ ధరలకు కొనుగోలు చేసి వాటిని రీసైక్లింగ్ చేసి మార్కెట్‌లో విక్రయించేవారు. ఇప్పుడు ఆ వ్యాపారం కాస్త తగ్గి నేరుగా కాకినాడు పోర్టుకు తరలించేం దుకు తూర్పుగోదావరికి చెందిన కొంతమంది బడా వ్యాపారస్తులు ఇక్కడ కొంతమంది ద్వారా వ్యాపారాన్ని చేస్తున్నట్టు చెబుతున్నారు. వీరితో పాటు ప్రతి గ్రామంలో బియ్యంను కొనుగోలు చేసే వారు తయారయ్యారు. ఒక లారీ ట్రిప్ లక్ష్యంకు చేరితే రాత్రికి రాత్రే లక్షల్లో ఆదాయం వస్తుంది. దీంతో కేసులు పెట్టినా పట్టించుకోకుండా ఈ చీకటి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.కిలోకు రూ.15ఒకప్పుడు రేషన్ బియ్యం కిలోకు రూ.8 నుంచి రూ.10లు మాత్రమే ఇచ్చేవారు. ఇప్పుడు డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం కేజీ రేషన్ బియ్యం రూ.15 నుంచి రూ.16 వర కు ధర కట్టి కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల బ్లాక్ మార్కెట్ చేస్తున్నారు. ఎక్కు వ మొత్తంలో రేషన్ బియ్యం అందించే వ్యాపారస్తులకు, కొంతమంది డీలర్లకు నేరుగా కేజీకి రూ.20నుంచి రూ.22లు ధర ఇస్తున్నట్టు సమాచారం.పట్టని అధికారులురేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు విని పిస్తున్నా యి. ఒకవేళ పట్టుకున్నా కొంతమంది రాజకీయ నాయకులు, ఉన్న తాధి కారులు తమకు బంధు వులంటూ బెదిరింపు లకు దిగుతున్నారు. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి బియ్యం మాఫియా పై కఠిన చర్యలు తీసుకుని అడ్డుకో వాలంటూ పలువురు కోరుతున్నారు.

# టెక్నాలజీ వినియోగంలో విద్యార్థులు అడుగు ముందుకేయాలి..

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పిలుపు!



**నమస్తే హైదరాబాద్ :** కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తాజాగా యువ విద్యార్థులకు కీలక సందేశం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ కొత్త ఆవిష్కరణలు జరుగుతున్నాయని, దీనికి అనుగుణంగా విద్యార్థులు తమను తాము మెరుగుపరచుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. ఢిల్లీలో 'సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్' నిమిత్తం పర్యటిస్తున్న విద్యార్థులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మాటలు చెప్పారు. వేగంగా మారుతున్న ప్రపంచంలో విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవడం అత్యంత అవసరం అని మంత్రి నొక్కి చెప్పారు.

నేటి కాలంలో ఏ రంగాన్ని తీసుకున్నా, అక్కడ టెక్నాలజీ వినియోగం గణనీయంగా పెరుగుతోందని రామ్మోహన్ నాయుడు వివరించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కేవలం తెలుసుకోవడం మాత్రమే కాకుండా, దానిని తమ చదువులో, భవిష్యత్తు లక్ష్యాల సాధనలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని విద్యార్థులను ఆయన కోరారు. ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, నిరంతర అభ్యాసమే విజయానికి తొలి మెట్టు అని సూచించారు.

విద్యార్థులు తమ కలలు మరియు లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటు అందిస్తుందని మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. విద్యార్థులు కోరుకునే అత్యున్నత శిఖరాలను చేరుకునేందుకు అవసరమైన అన్ని బాటలు వేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. యువతలో ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. చివరగా, మంత్రి రామ్మోహన్ నాయుడు విద్యార్థులకు ఒక ముఖ్యమైన పిలుపునిచ్చారు. వారు తమ దృష్టిని కేవలం దేశీయ విజయాలకే పరిమితం చేయకుండా, అంతర్జాతీయ స్థాయిలో సక్సెస్ కావడానికి కృషి చేయాలని కోరారు. ప్రపంచ వేదికపై భారతదేశ ఖ్యాతిని పెంచే విధంగా విద్యార్థులు తమను తాము తీర్చిదిద్దుకోవాలన్నారు. టెక్నాలజీని సాధనంగా ఉపయోగించుకుని తమ కృషిని కొనసాగించాలని ఆయన సూచించారు.

# గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీ నం.1.. కీలకం కానున్న బయోమాస్, రైతులకు 'డబుల్' ఆదాయం!



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి బయోమాస్ (%దీఖశీ-ఝం%) ఒక కీలకమైన వనరుగా మారనుంది. రాష్ట్రం బయోమాస్ వనరులలో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని %ఖ్రా% గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు ఛైర్మన్ సారస్వత్ వెల్లడించారు. ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బయోమాస్‌ను వినియోగించడం ద్వారా పర్యావరణహితమైన గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయవచ్చని, ఇది రాష్ట్ర ఇంధన భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు.

ఈ బయోమాస్ ఆధారిత హైడ్రోజన్ ఉత్పత్తి విధానం వల్ల రైతులకు ఆదాయం మెరుగుపడడమే కాకుండా, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని సారస్వత్ స్పష్టం చేశారు. వ్యవసాయ వ్యర్థాలు, పంటల అవశేషాలు వంటి బయోమాస్‌ను హైడ్రోజన్ ఉత్పత్తికి ముడిసరుకుగా ఉపయోగించడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందగలుగుతారు. అంతేకాకుండా, బయోమాస్ సేకరణ, రవాణా, ప్రాసెసింగ్ వంటి కార్యకలాపాల్లో స్థానిక యువతకు ఉపాధి లభించే అవకాశం ఉంది.

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి దిశగా ఏపీ పెద్ద అడుగు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (%జూ%) విజయానంద్ వెల్లడించిన వివరాల ప్రకారం, విశాఖపట్నం జిల్లాలోని పూడిమడక వద్ద %చీ+జూ (చీూజ% గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్) ఒక భారీ హైడ్రోజన్ హబ్‌ను నెలకొల్పుతోంది. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం ?1.85 లక్షల కోట్లుగా ఉంది. ఈ హబ్ ద్వారా రోజుకు 1,500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

పూడిమడక హైడ్రోజన్ హబ్ ఏర్పాటు, బయోమాస్ వనరుల వినియోగంపై దృష్టి పెట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలవనుంది. రోజుకు 1,500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం రాష్ట్రానికి ఇంధన భద్రతను అందించడంతో పాటు, దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో గ్రీన్ హైడ్రోజన్‌ను సరఫరా చేసే కేంద్రంగా రాష్ట్రం మారడానికి దోహదపడుతుంది. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు ఏకకాలంలో ఊతమివ్వనుంది.

# ముఖ్య హెచ్చరిక.. ఏపీలో రేపు వానలు, పిడుగుల ప్రమాదం! అప్రమత్తంగా ఉండండి!



**నమస్తే హైదరాబాద్ :** వాతావరణంలో ఏర్పడిన ద్రోణి ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం (రేపు) వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లో ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంది. ఈ జిల్లాల ప్రజలు వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంస్థ సూచించింది.

వర్షాలతో పాటు కొన్ని ప్రాంతాలలో పిడుగులు పడే ప్రమాదం కూడా ఉందని ప్రత్యేకంగా పేర్కొంది. పిడుగులు ప్రాణాలకు, ఆస్తులకు తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉన్నందున, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో, చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకుండా సురక్షితమైన ఆశ్రయం పొందాలని విపత్తుల నిర్వహణ అధికారులు సూచిస్తున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు, పశువుల కాపరులు మరింత జాగ్రత్తగా ఉండాలి.

అకస్మాత్తుగా వాతావరణం మారే అవకాశం ఉన్నందున, ఈ మూడు జిల్లాల ప్రజలు తమ దైనందిన కార్యక్రమాలను తదనుగుణంగా ప్లాన్ చేసుకోవాలి. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడవచ్చు కాబట్టి, అత్యవసరమైన వస్తువులను, బ్యాకప్ లైట్లను సిద్ధం చేసుకోవడం మంచిది. అంతేకాకుండా, లోతట్టు ప్రాంతాల ప్రజలు వరద ముంపు ప్రమాదం గురించి అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లడానికి సిద్ధంగా ఉండాలని సంస్థ తెలిపింది. అందిస్తున్న వాతావరణ సమాచారాన్ని, హెచ్చరికలను ఎప్పటికప్పుడు అనుసరించడం చాలా ముఖ్యం. పిడుగుల నుంచి రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం జరుగుతోంది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సూచనలను పాటించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చు. తక్షణ సహాయం లేదా సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్‌లను సంప్రదించాలని సంస్థ కోరింది.

# ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేశారో .. పట్టాభి వార్నింగ్



విశాఖపట్నం, నవంబర్ 6: వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ హయాంలో విశాఖను డ్రగ్స్ అడ్డాగా మార్చారని ఆరోపించారు. వైసీపీ హయాంలో గంజాయి కంటైనర్ , పెద్ద ఎత్తున గంజాయి దొరికేవన్నారు. వైసీపీ నేతల అరాచకాలు ఆగడం లేదని... విశాఖలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి డ్రగ్స్‌తో పట్టుబడ్డారని అన్నారు. వైసీపీ యువజన విభాగం డ్రగ్స్ ముఠాగా మారిందని.. రెడ్ హ్యాండెడ్‌గా కొండా రెడ్డి దొరికారంటూ వ్యాఖ్యలు చేశారు. కొండారెడ్డి దొరకగానే వైసీపీ నేతలు ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు.ఇప్పటి వరకు కొండారెడ్డిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో గుడివాడ అమర్నాథ్ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు రేవ్ పార్టీ చేసుకున్నట్లు సమాచారం వచ్చిందని... విచారణ జరిపిస్తామని అన్నారు. వైసీపీ నేతలు యువతకు డ్రగ్స్ సరఫరా చేసి.. రప్పా రప్పా రాజకీయాలు చేయాలని అనుకుంటారా అంటూ ఫైర్ అయ్యారు. డ్రగ్స్‌పై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని.. ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. విశాఖలో కానీ, ఎక్కడైనా సరే.. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చిందంటే అంతా చంద్రబాబు కృషి వలనే అని అన్నారు. డేటాకి మైండ్ అప్లై చేస్తే... ఏఐ అని జగన్ అంటారా ? ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియట్లేదు అంటూ ఎద్దేవా చేశారు. మొదట గూగుల్ సెంటర్‌ను వైసీపీ నేతలు వ్యతిరేకించారని.. అందరూ ఉమ్మి వేస్తే ఇప్పుడు సమర్థిస్తున్నారని పట్టాభి వ్యాఖ్యలు చేశారు.

పెట్టుబడుల సదస్సుపై... పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు విశాఖకు వస్తున్నారని పట్టాభి అన్నారు. విశాఖలో 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను సమీక్షించామని తెలిపారు. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేయడానికి జీవీఎంసీ అద్భుతంగా పనిచేస్తోందని.. మేయర్ పీలా శ్రీనివాసరావును అభినందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని.. మూడు వేల మందికిపైగా ప్రతినిధులు వస్తారని చెప్పారు. పది లక్షల కోట్ల ఒప్పందాలు జరుగుతాయని.. ఏడున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

# మా రెవెన్యూ డివిజన్లను కొనసాగించండి: పరిటాల సునీత



**నమస్తే హైదరాబాద్ :** రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రెండు రెవెన్యూ డివిజన్లను యథాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు, ఒక నియోజకవర్గంలోని మండలాలు ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండాలన్న దానిపై మంత్రివర్గ ఉపసంఘం, రెవెన్యూ శాఖలు యోచిస్తున్న తరుణంలో ఆమె ఈ విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆమె కోరారు.

# దివంగత మాలేపాటి సుబ్బానాయుడు చిత్రపటానికి నివాళులు -మంత్రి లోకేష్



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా సేవలందించిన దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గురువారం పరామర్శించారు.కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్ , నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యన్. ఎం.డి. ఫరూక్, నెల్లూరు పార్లమెంట్ సభ్యుల వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.దివంగత మాలేపాటి సుబ్బానాయుడు గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , సుబ్బానాయుడు తో తనకు ఉన్న ఆప్యాయ అనుబంధాన్ని స్మరించుకున్నారు.

# రాష్ట్రం నుంచి జగన్‌ను తరిమికొట్టాలి..




**నమస్తే హైదరాబాద్ :** విజయవాడ: మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని.. అలాగే జగన్‌కూ సూపర్ చెక్ పెట్టబోతున్నామని చెప్పారు. జగన్‌కు అధోగతి తప్పదన్నారు. జగన్ బతుకును ఘోరం చేస్తామంటూ ధ్వజమెత్తారు. ప్రజలే ఛీ కొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని విమర్శించారు. భారతి రెడ్డి రూ.400 కోట్లు బంగారం కొన్నారని గుర్తు చేశారు.రాష్ట్రంలో జగన్.. భారతి రాజ్యాంగాన్ని అమలు చేశారని ఆదినారాయణ రెడ్డి ఆరోపించారు. పులివెందుల ఎన్నికలలో జగన్‌ను ప్రజలు తరమికొట్టారని పేర్కొన్నారు. బడ్జెట్ అంటే అక్షయపాత్ర కాదు.. కల్పతరువు కాదు.. ఆ మాత్రం తెలియకుండా జగన్ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గూగుల్ డేటా సెంటర్ వస్తే జగన్ ఓర్వలేక పోతున్నారన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎంతోమంది పాత్ర ఉందని చెప్పారు. అసలు దోషులు దాగి ఉన్నారు.. వారికోసం సీబీఐకి కేసు అప్పగించాలని సూచించారు. వైఎస్ వివేకానంద రెడ్డిని తాను, బీటెక్ రవి, సతీష్ రెడ్డి కలిసి చంపామని వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.లిక్కర్ కేసులో కూడా జగన్ రెడ్డి పాత్ర ఉందని ఆదినారాయణ రెడ్డి ఆరోపించారు. జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. అప్పులు, తప్పులు, పెద్ద గొప్పలు.. ఇదే జగన్ తీరు అని ఎద్దేవా చేశారు. ఉద్యోగులతో టాయిలెట్‌లు కడిగించారు, మద్యం అమ్మించారని.. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదన్నారు. మూడేళ్లల్లో ఏపీ అభివృద్ధి ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరూ చూస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఏపీకి పట్టిన దరిద్రం జగన్ అని ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. రాష్ట్రం నుంచి జగన్‌ను పూర్తిగా తరిమికొట్టాలన్నారు. మేకపాటి రాజమోహన్ రెడ్డి మాటలు చూసి అయినా వైసీపీ నేతలు సిగ్గు తెచ్చుకోవాలని హితవు పలికారు. జగన్‌తో పాటు అనేక మంది జైలుకు పోవడం ఖాయమని స్పష్టం చేశారు. అవినాష్ రెడ్డి త్వరలోనే జైలుకు వెళ్తారన్నారు. ఈ రాష్ట్రం సర్వనాశనం కావాలనేదే జగన్ ఆకాంక్షని విమర్శించారు.

ప్రజల్లోనే కాదు, చెల్లెళ్లతో కూడా జగన్ ఛీ కొట్టించుకున్నారని ఆదినారాయణ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు డబ్బులు, పదవి ఉంటే చాలు... ధర్మం, న్యాయం అవసరం లేదని ఆరోపించారు. అందుకే పద్ధతి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ధర్మ సంస్కృతి కూటమి ప్రభుత్వానిది... ధర్మ వికృతి జగన్ ది అని విమర్శించారు. మోదీ మూడు సార్లు ప్రధాని కావడంతో మన దేశానికి విశ్వఖ్యాతి దక్కిందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# తుంగభద్రనదిలో అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్లు

**అనుమతుల్లేకుండా దోచేస్తున్న అక్రమార్కులు**
**కన్నెత్తి చూడని మైనింగ్, రెవెన్యూ అధికారులు**
**పని చేయని సీసీ కెమెరాలు**



కౌతాళం, నవంబరు 6 మండలంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నదిలో ఇసుకను అక్రమార్కులు తోడేస్తున్నారు. ఎలాంటి అనుమతుల్లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఇసుకాసురులు. మండలంలో నదిచాగి, గుడికంబాలి, మరళి గ్రామాల్లోని ఇసుక రీచ్‌లకు ప్రభుత్వ అనుమతులున్నా ప్రస్తుతం నదిలో నీరు ఉండటంతో ఇసుక రీచ్‌ల నుంచి తాత్కాలికంగా ఇసుక తరలింపును నిలిపి వేశారు. రోడ్లు గుంతలమయంగా మారి..ట్రాక్టర్ల ద్వారా ఇసుకను నిత్యం తరలిస్తుండటంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సి మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు మాముళ్ల మత్తులో ఇటువెపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టినా అది నిజమైన లబ్దిదారులకు అందడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

దూరం పెరిగే కొద్ది..

ట్రాక్టర్ ఇసుక కావాలంటే 20-30కిలోమీటర్ల దూరానికి రూ.3వేల నుంచి రూ.5వేలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుంది. దూరం పెరిగేకొద్ది ఇసుక మరో రేటు ఉంటుంది. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు నదితీర ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఇసుక అక్రమ రవాణాదారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నీరు తక్కువ ఉన్న ప్రదేశంలో..నదిచాగి రీచ్ వద్ద నదిలో నీరు తక్కువ ఉన్న ప్రదేశంలోకి నిత్యం వందల సంఖ్యలో ట్రాక్టర్‌ల ద్వార ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్‌కు రూ.800నుంచి రూ.1000 ప్రకారం వసూలు చేస్తూ అక్రమాలకు తెరలేపారు. ఇక్కడ నుంచి మండలంలోని ఇతర గ్రామాలతో పాటు కోసిగి, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాలకు ట్రాక్టర్ల ద్వార రవాణా చేస్తున్నారు. నదిచాగి వద్ద ఉన్న తుంగభద్ర నది నుంచి కాత్రికి, పొదలకుంట, సుళేకేరి మీదుగా కౌతాళం ఆదోని మండలాలకు, నదిచాగి హల్వి మీదుగా కోసిగి, ఎమ్మిగనూరుకు నిత్యం వందల సంఖ్యలో ఇసుకను తరలిస్తున్నారు.కేసులు నమోదు చేస్తాంఇసుక తరలింపుపై తహసీల్దార్ రజినీకాంత్ రెడ్డిని వివరణ కోరగా ప్రస్తుతం నదిలో నీరు ఉండటంతో ఇసుక తరలింపును నిలిపివేశామన్నారు. ఎవరైన అనుమతులు లేకుండా నది నుంచి ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# ఏసీబీ సోదాలు

**జిల్లాలోని మూడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 11 నుంచి రాత్రి 7 గంటల వరకూ నిర్వహణ**
**అనంతరం సబ్ రిజిస్ట్రార్‌లను,**
**డాక్యుమెంట్ రైటర్లను తమ కార్యాలయానికి తీసుకువెళ్లి వాంగ్మూలాలు నమోదు**
**సూపర్ బజార్ (ఆర్‌వో), పెదగంట్యాడ కార్యాలయాల్లో నగదు దొరికినట్టు ప్రచారం**
**వివరాలు వెల్లడించని అధికారులు**
**తనిఖీలతో నిలిచిన రిజిస్ట్రేషన్లు**
**నేడు కూడా కొనసాగింపు**



**నమస్తే హైదరాబాద్ :** అవినీతి నిరోధక శాఖాధికారులు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. జిల్లాలోని సూపర్‌బజార్ (ఆర్‌ఓ) కార్యాలయం, మధురవాడ, పెదగంట్యాడల్లో తనిఖీలు చేశారు. ఉదయం 11 గంటలకు వెళ్లిన ఏసీబీ అధికారులు రాత్రి ఏడు గంటల వరకూ అక్కడే ఉన్నారు. ఆ తరువాత సబ్ రిజిస్ట్రార్లను, కొంతమంది డాక్యుమెంట్ రైటర్లను, వారి సహాయకులను ఏసీబీ కార్యాలయానికి తీసుకువెళ్లారు. రాత్రి తొమ్మిది గంటల వరకూ అక్కడే ఉంచి స్టేట్‌మెంట్లు నమోదు చేసుకున్నారు. ఈ తనిఖీలు గురువారం కూడా కొనసాగే అవకాశం ఉంది. ఈ సోదాల సమాచారం అధికారులు అత్యంత రహస్యంగా ఉంచారు.

కొంతమంది వద్ద డబ్బులు?

ఏసీబీ తనిఖీలలో కొందరి వద్ద నగదు లభ్యమైందని ప్రచారం జరుగుతోంది. సూపర్ బజార్ కార్యాలయంలో రూ.10 వేలు, పెదగంట్యాడ కార్యాలయంలో రూ.2 లక్షల వరకూ దొరికిందని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ మొత్తం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బంది వద్ద కాకుండా అక్కడకు రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన డాక్యుమెంట్ రైటర్లు, వారి సహాయకుల వద్ద లభించిందని సమాచారం.

ఎప్పుడూ వారి వద్దే నగదు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వివిధ పనులు చేయించడానికి డాక్యుమెంట్ రైటర్లు దళారులుగా ఉంటున్నారు. ఎవరైతే ఆస్తిని కొంటున్నారో...వారికి ముందే ఎంత ఖర్చు అవుతుందో చెబుతారు. ఆస్తి విలువపై రిజిస్ట్రేషన్ చార్జీలు 7.5 శాతం చెల్లించాలని, కార్యాలయం ఖర్చులకు ఆస్తిని బట్టి రూ.10 వేలు నుంచి రూ.20 వేల వరకు అదనంగా తీసుకుంటారు. అందులో డాక్యుమెంటేషన్ చార్జీల కింద సగం మినహాయించుకుని మిగిలినది కార్యాలయం సిబ్బందికి ఎక్కడో బయట అందిస్తారు. ఇది ఆయా కార్యాలయాల్లో జరిగే రొటీన్ వ్యవహారం. ఏసీబీకి భయపడి ఆఫీస్‌లో ఈ వ్యవహారాలను నడపడం లేదు. రిజిస్ట్రేషన్ల సమయంలోనే కక్షిదారుల వద్ద డాక్యుమెంట్ రైటర్లు డబ్బులు తీసుకుంటారు. కొందరు వారి కార్యాలయంలో పెట్టి వస్తే...మరికొందరు నేరుగా జేబుల్లోనే పెట్టుకొని తిరుగుతారు. అందుకని ఏసీబీ అధికారులు డాక్యుమెంట్ రైటర్లను, వారి సహాయకులను కూడా సోదాలు చేశారు. సూపర్‌బజార్ కార్యాలయంలో ఉన్న ముగ్గురిని ఏసీబీ కార్యాలయానికి తీసుకువెళ్లారు.

ఎక్కువ లావాదేవీలే జరిగే కార్యాలయాలపైనే..

సూపర్ బజార్, మధురవాడల్లో ఎక్కువ లావాదేవీలు జరుగుతాయి. రోజుకు ఎలా లేదన్నా 20 నుంచి 30 వరకు డాక్యుమెంట్లు రిజిస్టర్ చేస్తారు. అందుకే ఏసీబీ అధికారులు ఈ కార్యాలయాలను ఎంచుకున్నట్టు సమాచారం. ఏసీబీ అధికారులు వారితో పాటు కొన్ని డాక్యుమెంట్లను, రిజిస్టర్లను కూడా తీసుకువెళ్లారు. విశాఖ జిల్లా రిజిస్ట్రార్ సెలవులో ఉండడంతో అనకాపల్లి జిల్లా రిజిస్ట్రార్‌ను పిలిపించి, వారి ఎదుట స్టేట్‌మెంట్లు నమోదు చేసుకున్నారు. అధికారులను నిర్బంధించడం వల్ల ఆయా కార్యాలయాల్లో లావాదేవీలు పూర్తిస్థాయిలో జరగలేదు. చాలామందిని బయటే ఉంచేశారు.

# చెరువులనూ వదలట్లే! ఆక్రమణకు గురవుతున్న వరహాల గెడ్డ ప్రాంతం

**నమస్తే హైదరాబాద్ :** పార్వతీపురం, నవంబరు 6 ఆక్రమణదారులు ప్రభుత్వ భూములు, స్థలాలతో పాటు చెరువులనూ వదలడం లేదు. జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న చెరువులతో పాటు గెడ్డ సైతం ఆక్రమణకు గురవుతోంది. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఆక్రమణదారులకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది. పార్వతీపురం మండలం బాగొడబ రెవెన్యూ పరిధిలోని చెరువు విస్తీర్ణం గతంలో 50 ఎకరాల పైబడి ఉండేది. ప్రస్తుతం ఆక్రమణలతో ఆ చెరువు విస్తీర్ణం సగం కూడా పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా కొత్తవలసలో సంగంనాయుడు చెరువు, కొత్త చెరువు తదితర చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. జిల్లా కేంద్రంలోని వరహాల గెడ్డ సైతం కబ్జాకు గురవుతోంది. గత కొన్నిదశాబ్దాలుగా ఈ గెడ్డ ఆక్రమణలకు గురవుతున్నప్పటికీ ఇరిగేషన్‌శాఖ చూసీచూడనట్టు వ్యవహరిస్తుంది. తాజాగా వరహాల గెడ్డ స్థలం చేతులు మారినట్లు తెలుస్తోంది. చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు మాటలు చెప్పడమే తప్ప చేతల్లో మాత్రం చూపించడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా సర్వేలు నిర్వహించడం, తర్వాత ఆ నివేదికలను తుంగలోకి తొక్కడం పరిపాటిగా మారింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వరహాల గెడ్డ ఆక్రమణలపై అప్పటి రెవెన్యూ, ఇరిగేషన్, ఇంజనీరింగ్, మునిసిపల్ అధికారులు సర్వేలు నిర్వహించారు. కొన్ని రికార్డులు లేకపోయినా పూర్వపు రికార్డులను తీసుకొని వచ్చి మరీ సర్వే చేపట్టారు. తరువాత ఏమైందో గానీ ఆ సర్వే నివేదికలను పూర్తిగా తుంగలోకి తొక్కారు. ఈ విషయమై తహసీల్దార్ సురేష్‌ను వివరణ కోరగా.. 'వరహాల గెడ్డ ప్రాంతాన్ని సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించే బాధ్యతను మునిసిపల్ అధికారులకు అప్పగించాం.



రెవెన్యూ శాఖ ద్వారా సర్వేకు అవసరమైన సహకారాన్ని అందిస్తున్నాం. లంకెల చెరువు కూడా సర్వే చేస్తాం. నివేదిక వచ్చిన తర్వాత మా శాఖ ద్వారా తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటాం.' అని తెలిపారు. ఇదే విషయమై ఇరిగేషన్ డీఈఈ ఉదయ్‌భాస్కర్‌ను వివరణ కోరగా.. 'ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్న చెరువులను సర్వే చేస్తున్నాం. వరహాల గెడ్డకు సంబంధించి ఆక్రమణలను గుర్తించాం.' అని తెలిపారు.

# వైసీపీ ఎంపీ పిల్‌పై ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం

**నమస్తే హైదరాబాద్ :** వీఆర్‌లో ఉన్న పోలీస్ అధికారులకు జీతాలు రావడం లేదని వైసీపీ ఎంపీ గురుమూర్తి ఆంధ్రప్రదేశ్ హై కోర్టులో పిల్ వేశారు. ఎంపీ గురుమూర్తి వేసిన పిటిషన్‌పై ఇవాళ(బుధవారం) చీఫ్ జస్టిస్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయస్థానం పలు ప్రశ్నలని ఎంపీకి సంధించింది. పోలీస్ సేవలను ఎక్కడ వినియోగించుకోవాలో పోలీసు శాఖకు బాగా తెలుసని చెప్పుకొచ్చింది. పోలీసులకు ఫలానా విధులని అప్పగించాలని తాము ఎలా ఆదేశించగలమని ధర్మాసనం ప్రశ్నించింది. జీతాలు రాకుంటే ఆ పోలీసులే నేరుగా కోర్టును ఆశ్రయించవచ్చు కదా..? అని అడిగింది. పోలీసుల తరపున వైసీపీ ఎంపీ గురుమూర్తి ఎలా పిల్ దాఖలు చేస్తారని ప్రశ్నించింది. వీఆర్‌లో ఉన్న పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలను లేవనెత్తుతూ పోలీస్ అధికారుల సంఘం లేదా జీతాలు అందని పోలీసులు ఎవరూ తమను ఆశ్రయించలేదని హైకోర్టు గుర్తు చేసింది. మార్గదర్శకాలు అమలు చేయకుంటే కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంబించే అధికారం తమకు లేదని పేర్కొంది ధర్మాసనం.

అయితే, పేద, అణగారిన వర్గాల గొంతుకను వినిపించేందుకే పిల్ వేసినట్లు వైసీపీ ఎంపీ గురుమూర్తి హైకోర్టుకు తెలిపారు. పోలీసులు ఆ నిర్వచనం పరిధిలోకి రారని తేల్చిచెప్పింది. సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు తగిన వేదికను ఆశ్రయించాలని




పిటిషనర్‌కు సూచించింది. ఈ నేపథ్యంలో పిల్‌ను కొట్టివేసింది ధర్మాసనం. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# జిల్లాల మార్పుల నేపథ్యంలో రామచంద్రపురం నియోజకవర్గంలో నిరసనలు



**నమస్తే హైదరాబాద్ :** రామచంద్రపురం నియోజకవర్గాన్ని బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి తొలగించి, కాకినాడ జిల్లాలో విలీనం చేయాలన్న డిమాండ్ మళ్లీ ఊపందుకుంది. ఈ మేరకు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఇవాళ రామచంద్రపురం బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ డిమాండ్‌తో జేఏసీ ఆధ్వర్యంలో స్థానికులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు.తమ నియోజకవర్గానికి పరిపాలన సౌలభ్యం దృష్ట్యా కాకినాడ జిల్లానే అనుకూలంగా ఉంటుందని జేఏసీ నేతలు స్పష్టం చేస్తున్నారు. కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం తమకు సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉందని, అదే కాకినాడ అయితే కేవలం 30 కిలోమీటర్ల దూరంలోనే ఉందని వారు గుర్తుచేస్తున్నారు. భౌగోళికంగా, వాణిజ్యపరంగా కూడా తమకు కాకినాడతోనే ఎక్కువ సంబంధాలున్నాయని ప్రజలు చెబుతున్నారు.కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని జేఏసీ నాయకులు మండిపడుతున్నారు.

# ఏపీలో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు.. ఆరుగురు అరెస్ట్

కడప, నవంబరు6 ఆన్‌లైన్ యాప్ ద్వారా బెట్టింగ్నిర్వహిస్తున్న ఓ ముఠా గుట్టు రట్టు చేశారు కడప జిల్లా పోలీసులు . పొద్దుటూరులో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కి పాల్పడుతున్న ఆరుగురు బెట్టింగ్ ముఠా సభ్యులని ఇవాళ(బుధవారం) అరెస్టు చేశారు. ఈ క్రమంలో బెట్టింగ్ ముఠా సభ్యులపై బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. ఆరుగురు క్రికెట్ బుకీల దగ్గరి నుంచి రూ. 6.28 లక్షల నగదు, 8 మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పాస్ బుక్‌లని స్వాధీనం చేసుకున్నారు కడప జిల్లా పోలీసులు. ఈ కేసుకి సంబంధించిన వివరాలను మీడియాకు కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ వెల్లడించారు. బెట్టింగ్ ముఠా సభ్యులని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించారు. పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. భారీగా ఫేక్ కరెంట్ బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయిస్తూ బెట్టింగ్ వెబ్‌సైట్‌కు లింక్ చేసి, క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఆర్థిక నేరాలకు బెట్టింగ్ ముఠా సభ్యులు పాల్పడుతున్నారు.

# సినిమా



## విజయ్-రష్మికల పెళ్లి ముహూర్తం ఫిక్స్!

టాలీవుడ్ లవ్ బర్డ్స్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా జోడీ మరో సారి ట్రెండ్ అవుతోంది. నెట్టింట వీరి పెళ్లి వార్తలు మళ్లీ గుప్పుమంటున్నాయి. ఇటీవలే వీరిద్దరికి ఎంగేజ్‌మెంట్ అయినట్లు వార్తలొచ్చాయి. అయితే ఈ విషయంలో ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. కానీ రష్మిక, విజయ్ చేతులకు ఎంగేజ్మెంట్ రింగ్స్ ఉన్నాయని, త్వరలోనే పెళ్లిపీటలెక్కనున్నారని తెగ సంతోషపడిపోతున్నారు. ఇప్పుడు ఏకంగా వీరి పెళ్లి మూహూర్తంపై చర్చ మొదలైంది. విజయ్-రష్మికల పెళ్లి ఎప్పుడు? ఎక్కడ? అని తెగ చర్చ జరుగుతోంది. అలాగే సింపుల్ గా పెళ్లి చేసుకుంటారా? లేదా డెస్టినేషన్ వెడ్డింగా? అని సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తోంది. కొందరైతే ఏకంగా పెళ్లి ముహూర్తం, వేదిక కూడా ఫిక్స్ చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ జంట ఒక్కటి కానున్నారని సోషల్ మీడియాలో ఒక పోస్ట్ వైరలవుతోంది. 26వ తేదీన విజయ్-రష్మికల పెళ్లి ముహూర్తం ఫిక్స్ చేశారని ఇందులో ఉంది. అలాగే రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని కోట ఈ గ్రాండ్ వెడ్డింగ్‌కు వేదిక కానుందని ఒక వార్త హల్ చల్ చేస్తోంది. మరి ఇందులో ఎంత నిజముందో తెలియదు కానీ ఇప్పుడీ వార్త నెట్టింట తెగ వైరలవుతోంది.

కాగా ఇటీవల ఓ టాక్ షోకు హాజరైన రష్మిక మందన్నా తన చేతికి ఉన్న ఉంగరాల గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. తన చేతికి ఉన్న రింగ్స్ లో ఒకటి చాలా స్పెషల్ అని చెప్పింది. ఈ విషయంలో జనాలు ఏమనుకున్నా తనకు సంతోషమేనంది. తద్వారా విజయ్ తో తనకు నిశ్చితార్థం జరిగినట్లు చెప్పకనే చెప్పింది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే థామ సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చింది రష్మిక. హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా వంద కోట్లకు పైగానే కలెక్షన్లు రాబట్టింది. ఇక త్వరలోనే ది గర్ల్ ఫ్రెండ్ అనే మరో కొత్త సినిమాతో ఆడియెన్స్ ముందుకు రానుంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో దసరా ఫేమ్ దీక్షిత్ శెట్టి హీరోగా నటిస్తున్నాడు.





## చిన్న వయసులోనే జుట్టు తెల్లబడుతుందా?..

నేటి ఆధునిక యుగంలో, చాలా మంది చిన్న వయసులోనే జుట్టు తెల్లబడటం అనే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు, తెల్ల జుట్టు వృద్ధులకు మాత్రమే వస్తుందని చెప్పేవారు . కానీ ఇప్పుడు ఇది 18 నుండి 20 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులలో ఎక్కువగా కనిపిస్తుంది. జన్యుశాస్త్రం మాత్రమే కాకుండా, కొన్ని ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాల లోపం కూడా ఈ సమస్యలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా, జీవనశైలి , ఆహారం, మానసిక ఒత్తిడి వంటి అంశాలు కూడా ఈ సమస్యకు దోహదం చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.విటమిన్లు, తెల్ల జుట్టు మధ్య సంబంధం ఏమిటి?

జుట్టు రంగు అనేది మెలనిన్ అనే వర్ణద్రవ్యంపై ఆదారపడి ఉంటుంది. ఈ వర్ణద్రవ్యం శరీరంలోని మెలనోసైట్ కణాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. ఈ కణాలకు తగినంత పోషకాహారం అందనప్పుడు లేదా వాటి పనితీరు బలహీనపడినప్పుడు, మెలనిన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీనివల్ల జుట్టు సహజంగానే దాని రంగును కోల్పోయి తెల్లగా కనిపిస్తుంది. కొన్ని విటమిన్ల లోపం వల్ల జుట్టు అకాల బూడిద రంగులోకి మారుతుంది.

విటమిన్ బి12 లోపం

జుట్టు తెల్లబడడానికి విటమిన్ బి12 లోపం కూడా ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, జుట్టు కుదుళ్లకు ఆక్సిజన్ రవాణాకు సహాయపడుతుంది. మన శరీరంలో ఈ విటమిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు, జుట్టు కుదుళ్లకు తగినంత పోషకాహారం అందదు, అలాగే మెలనిన్ ఉత్పత్తి ప్రక్రియ నెమ్మదిస్తుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం, విటమిన్ బి12 లోపం శాఖాహారులలో ఎక్కువగా కనిపిస్తుంది. ఎందుకంటే ఈ విటమిన్ ఎక్కువగా జంతు ఉత్పత్తులలో లభిస్తుంది. శాఖహారులు ఈ లోపాన్ని అధిగమించడానికి, గుడ్లు, పాలు, పుట్టగొడుగులు వంటి ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది.

విటమిన్ డి లోపం

విటమిన్ డి ఎముకలకు మాత్రమే కాకుండా జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా అవసరం. దీని లోపం జుట్టు కుదుళ్లను బలహీనపరుస్తుంది. మెలనిన్‌ను ప్రభావితం చేస్తుంది. ప్రస్తుత జనరేషన్ యువత ఎక్కువగా ఇంట్లోనే గడపడం కారణంగా వారికి సూర్యరశ్మి తగలదు. దీని కారణంగా వారు విటమిన్ డిని ఎక్కువగా పొందలేరు. ఒక అధ్యయనం ప్రకారం, విటమిన్ డి స్థాయిలు తక్కువగా ఉన్న పిల్లలలో జుట్టు అకాల బూడిద రంగులోకి మారే అవకాశం ఉంది. ఈ లోపాన్ని ఎదుర్కోవడానికి, ప్రతిరోజూ 15 నుండి 20 నిమిషాలు ఎండలో గడపడం ముఖ్యం. కొవ్వు చేపలు, పాల ఉత్పత్తులు, పుట్టగొడుగులు, తృణధాన్యాలు తినడం వల్ల కూడా ఈ సమస్యకు చెక్‌పెట్టవచ్చు.

దీన్ని ఎలా నివారించాలి?

తెల్ల జుట్టును నివారించడానికి, పాలు, పెరుగు, గుడ్లు, ఆకుకూరలు, గింజలు వంటి సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం.

అవసరమైతే, మీ వైద్యుడు సూచించిన విధంగా మీరు విటమిన్ సప్లిమెంట్లను కూడా తీసుకోవచ్చు.

మీ సహజ విటమిన్ డి అవసరాలను తీర్చడానికి ఎండలో కొంత సమయం గడపడానికి ప్రయత్నించండి.

ధూమపానం, ఒత్తిడిని నివారించడానికి ప్రయత్నించండి ఎందుకంటే ఇవి మెలనిన్‌ను కూడా ప్రభావితం చేస్తాయి, దీనివల్ల జుట్టు బూడిద రంగులోకి మారుతుంది.



## రాత్రి పడుకునే ముందు బొప్పాయి తింటే ఊహించని అద్భుతాలు..

కొంతమంది ఉదయం, మరికొందరు సాయంత్రం పండ్లు తీసుకోవడానికి ఇష్టపడతారు. అయితే పడుకునే ముందు మీ ఆహారంలో బొప్పాయిని చేర్చుకోవడం వలన మీ శరీరానికి అనేక అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉండే బొప్పాయిని రాత్రిపూట తినడం వలన ఆరోగ్యంపై కలిగే ప్రభావాలు ఇక్కడ వివరంగా ఉన్నాయి.

మెరుగైన జీర్ణక్రియకు సహాయం

బొప్పాయిలో పపైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది, ఇది ఆహారంలోని ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి, జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. రాత్రి భోజనం తర్వాత బొప్పాయి తినడం వలన జీర్ణ ప్రక్రియ సాఫీగా జరిగి, మీరు కడుపులో గ్యాస్, అసిడిటీ లేదా మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. పపైన్, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

బరువు తగ్గడం

మీరు బరువు తగ్గాలనుకుంటే, రాత్రిపూట బొప్పాయిని ఆహారంలో చేర్చుకోవడం ఒక తెలివైన ఎంపిక. ఇందులో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది చాలా సేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీనివలన రాత్రి ఆలస్యంగా లేదా నిద్రకు ముందు అనారోగ్యకరమైన చిరుతిండి తినాలనే కోరిక తగ్గుతుంది. బొప్పాయి మీ శరీర జీవక్రియను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది. ఇది కొవ్వును కరిగించడానికి తోడ్పడుతుంది.

## దీప్తి శర్మ, మెగ్ లానింగ్‌కు షాక్

మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన రిటెన్షన్ లిస్ట్ విడుదలైంది. నవంబర్ 6, గురువారం రిటెన్షన్ గడువు ముగియడంతో అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకున్న, విడుదల చేసిన ఆటగాళ్ల వివరాలను ప్రకటించాయి. ఈసారి రిటెన్షన్స్‌లో కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలి మహిళల ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్ను కూడా వారి వారి జట్లు విడుదల చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం ఈ నెలాఖరు (నవంబర్ 27)లో జరగనుంది. ఈ సందర్భంగా ఏ జట్టు ఎంత మందిని రిటైన్ చేసుకుంది, విడుదలైన స్టార్ ప్లేయర్‌ల వివరాలు చూద్దాం.

మహిళల ప్రీమియర్ లీగ్ 2026 కోసం రిటెన్షన్ గడువు ముగిసింది. ఈసారి గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఫ్రాంఛైజీలు కొన్ని అనూహ్య నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, సౌతాఫ్రికాను ఫైనల్ వరకు తీసుకెళ్లిన లారా వోల్వార్ట్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ మెగ్ లానింగ్?లను వారి జట్లు విడుదల చేయడం గమనార్హం.

ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్ల చొప్పున రిటైన్ చేసుకున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నలుగురు ఆటగాళ్లను, గుజరాత్ జెయింట్స్ ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా, యూపీ వారియర్స్ కేవలం ఒక్కే ఒక్క ప్లేయర్?ను మాత్రమే అట్టిపెట్టుకుంది. ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు, వారికి కేటాయించిన సొమ్ము వివరాలు తెలుసుకుందాం.

ముంబై ఇండియన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), హీలీ మాథ్యూస్ (రూ.1.75 కోట్లు), నట్-సైవర్ బ్రంట్ (రూ.3.5 కోట్లు)తో సహా ఐదుగురిని రిటైన్ చేసుకుంది. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, ప్రపంచకప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే ఇంగ్లాండ్ క్రికెటర్ నట్ సైవర్-బ్రంట్‌కే ఎక్కువ ధర కేటాయించారు.

మెగ్ లానింగ్‌ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. ఎనాబెల్ సదర్లాండ్, మారిజన్నె కాప్, జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, నిక్కీ ప్రసాద్ లను రిటైన్ చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన (రూ.3.5 కోట్లు), ఎలిస్ పెర్రీ (రూ.2 కోట్లు), రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్ లను అట్టిపెట్టుకుంది.

ఈ మెగా వేలం ప్రక్రియ నవంబర్ 27, 2025న నిర్వహించనున్నట్లు సమాచారం. జట్లకు ఆర్టీఎం కార్డుల విషయంలో పెద్ద తేడాలు ఉన్నాయి. ఆర్టీఎం కార్డులు ఏ జట్టుకు అందుబాటులో లేవు. గతంలో ఉన్న నియమం ప్రకారం.. యూపీ వారియర్స్ 4 ఆర్టీఎం కార్డులతో, గుజరాత్ జెయింట్స్ 3 ఆర్టీఎం కార్డులతో, ఆర్సీబీ 1 ఆర్టీఎం కార్డుతో వేలంలోకి దిగనున్నాయి. ఎంఐ, డీసీలకు మాత్రం ఎలాంటి ఆర్టీఎం కార్డులు అందుబాటులో లేవు. డబ్ల్యూపీఎల్ చరిత్రలో మొదటిసారి ముంబై ఇండియన్స్, రెండోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, మూడోసారి (2025) మళ్లీ ముంబై ఇండియన్స్ టైటిల్ గెలిచాయి.



## 11 డాట్ బాల్స్, 117 స్ట్రైక్ రేట్..

టీమిండియా యంగ్ టాలెంటెడ్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాడు. ముఖ్యంగా వైట్‌బాల్ క్రికెట్‌లో ఈ స్టార్ బ్యాటర్ నిలకడగా విఫలమవుతున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలోనూ గిల్ పేలవ ప్రదర్శన కొనసాగింది. నాల్గవ టీ20 మ్యాచ్‌లో గిల్ జట్టు తరఫున అత్యధిక పరుగులు (46) చేసినా, తన స్లో బ్యాటింగ్ కారణంగా విమర్శల పాలవుతున్నాడు. వరుసగా 14 ఇన్నింగ్స్‌లలో 50 పరుగుల మార్కును చేరుకోలేకపోయిన గిల్‌పై, టీ20 ఫార్మాట్‌లో అతని స్థానంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.టాలెంటెడ్ బ్యాటర్ అయినప్పటికీ శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం పేలవమైన ఫామ్‌తో పోరాడుతున్నాడు. ముఖ్యంగా లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్‌లో అతని నిలకడ లోపించింది. ఆస్ట్రేలియా సిరీస్‌లో గిల్ వరుసగా ఏడోసారి హాఫ్ సెంచరీ చేయడంలో విఫలమయ్యాడు. గత కొన్ని టోర్నమెంట్‌లను పరిగణనలోకి తీసుకుంటే, అతను మొత్తం 14 ఇన్నింగ్స్‌లలో 50 పరుగుల మార్కును అందుకోలేకపోయాడు. ఆస్ట్రేలియాపై నాల్గవ టీ20 మ్యాచ్‌లో గిల్ చేసిన బ్యాటింగ్ ప్రదర్శన, జట్టు ఓటమికి కారణమైందంటూ విమర్శలకు దారితీసింది.

నాల్గవ టీ20లో శుభ్‌మన్ గిల్ 46 పరుగులు చేసి జట్టు తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయితే, అతని ఇన్నింగ్స్ వేగంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. గిల్ తన 46 పరుగులు చేయడానికి 39 బంతులు తీసుకున్నాడు. అతని స్ట్రైక్ రేట్ కేవలం 117.95 మాత్రమే. టీ20 క్రికెట్‌లో ఇది చాలా నెమ్మదైన ఇన్నింగ్స్‌గా పరిగణిస్తారు. గిల్ ఏకంగా 11 డాట్ బాల్స్ ఆడాడు. అంటే, దాదాపు రెండు ఓవర్ల పాటు అతను ఒక్క పరుగు కూడా చేయలేదు. దీని కారణంగా సహచర ఆటగాళ్లపై, జట్టు మొత్తం స్కోరుపై ఒత్తిడి పెరిగింది.శుభ్‌మన్ గిల్ నిలకడగా విఫలమవుతుండటంతో, టీ20 అంతర్జాతీయ జట్టులో అతని స్థానంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీమిండియా గిల్‌ను వైస్ కెప్టెన్‌గా చేసి ఓపెనింగ్ స్థానాన్ని కల్పించింది. అయితే, గతంలో అతని స్థానంలో ఆడిన సంజు సామ్సన్ అద్భుత ప్రదర్శన చేశాడు. అలాగే యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ టీ20ల్లో 160కి పైగా స్ట్రైక్ రేట్‌తో మెరిసినా, ప్రస్తుతం జట్టులో స్థానం దక్కించుకోలేకపోతున్నాడు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..